నారద వర్తమాన సమాచారం

మాజీ సీఎం జగన్ పై కేసు నమోదు

అమరావతి

ఏపీ మాజీ సీఎం జగన్పై గుంటూరు జిల్లా నగరం పాలెం పోలీస్ స్టేషన్లో ఈరోజు కేసు నమోదైంది .

టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు ఫిర్యాదుతో జగన్తో పాటు సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్పై కేసు నమోదు చేశారు పోలీసులు . 120బీ , 166, 167, 197, 307, 326, 465, 504(34) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు .

గత సీఎం జగన్ ఒత్తిడితోనే తనను అక్రమంగా అరెస్ట్ చేసి , సునీల్కుమార్ వేధిం చారంటూ కంప్లయింట్లో పేర్కొన్నారు రఘురామ కృష్ణరాజు . కస్టడీ సమయం లో తనపై సునీల్కుమార్ హత్యాయత్నం చేశారని ఆరోపించారు .

దీంతో ఏ 1గా ఐపీఎస్ సునీల్కుమార్ , ఏ2గా ఐపీఎస్ సీతారామాంజ నేయులు, ఏ3గా జగన్ పేరును చేర్చారు పోలీసులు ...

ఏపీ మాజీ సీఎం జగన్పై గుంటూరు జిల్లా నగరం పాలెం పోలీస్ స్టేషన్లో ఈరోజు కేసు నమోదైంది . | 1